క్లుప్తంగా

ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలి



ప్రభుత్వ విప్‌ను కలిసిన భూ నిర్వాసితులు

వెల్గటూర్: ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించాలని కోటిలింగాల, మొక్కట్రావుపేట భూనిర్వాసితులు బుధవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి విన్నవించారు. కోటిలింగాలలో ఓపెన్ ల్యాండ్స్, కూలీ వేతనాలు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీలో లబ్ధి చేకూర్చాలని భూనిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం లక్ష్మణ్ కుమార్‌ను కలిసి విన్నవించగా, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి ముంపు గ్రామాల సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కూస లక్ష్మణ్, రాపాక మహేందర్, పోశయ్య, రాజయ్య, రామారావు, ముంపు గ్రామాల భూనిర్వాసితులు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కలను తొలగించాలి



పిచ్చిమొక్కల తొలగింపును పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి

జగిత్యాల: ఇందిరమ్మ ఇళ్ల మధ్యలో పేరుకుపోయిన పిచ్చిమొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. బుధవారం స్పెషల్ డ్రైవ్ కింద ఇందిరమ్మ ఇళ్ల మధ్యనున్న పిచ్చిమొక్కలను తొలగించగా వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య పాల్గొన్నారు.


లక్ష్య సాధనకు కష్టపడితే ఉజ్వల భవిష్యత్



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న అధ్యాపక బృందం

జగిత్యాల: లక్ష్య సాధనకు కష్టపడితే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం స్వాగతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లిదండ్రులపేరు నిలబెట్టాలని, ఇష్టపడి చదివితే చక్కటి భవిష్యత్ ఉంటుందన్నారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారం చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అలియా మక్సూద్, మల్లయ్య పాల్గొన్నారు.

క్షయ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి



క్షయ నిర్ధారణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాజేశ్వరి

జగిత్యాల: క్షయ నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని ఎస్టీడీసీ ఎపిడమాలజిస్ట్ డాక్టర్ రాజేశ్వరి అన్నారు. బుధవారం జాతీయ బృందం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో క్షయ నియంత్రణ కేంద్రాన్ని, అందులో ఉన్న యంత్రాలు, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో జాతీయ బృందం సభ్యులు అస్గర్, దినేశ్, మైక్రో బయాలజిస్ట్ రాధిక, ల్యాబ్ టెక్నిషియన్ సుధాకర్, డెప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉద్యమకారులకు స్థలం ఇవ్వాలి

జగిత్యాల: ఉద్యమకారులకు ప్రభుత్వ స్థలం ఇవ్వాలని ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు జువ్వాజి శంకర్ అన్నారు. బుధవారం సంఘ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇళ్లతో పాటు, రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు అందించాలని, ఉద్యమకారులకు ఒక కమిటీని నియమించాలన్నారు. కార్యక్రమంలో పడాల శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, గంగాధర్, ప్రేమ్‌కుమార్, గణేశ్ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా వంతెన

సారంగాపూర్: బీర్‌పూర్ మండల కేంద్రం నుంచి ఇందిరానగర్ వైపు వెళ్లే దారిలో ఎనోటన ఏళ్ల కింద నిర్మించిన వంతెన మంగళవారం ఒక వైపు కూలి ప్రమాదకరంగా మారింది. బీర్‌పూర్ జూనియర్ కళాశాలకు సమీపంలో ఉన్న ఈ వంతెన రోళ్లవాగు ప్రాజెక్టు నుంచి నీరు దిగువన కాలువ ద్వారా పంట పొలాలు వెళ్లేందుకు 30 ఏళ్ల క్రితం నిర్మాణం చేపట్టారు. వాహనాలు ఈ వంతెనపై నుంచి రోజంతా ప్రయాణిస్తుంటాయి. వంతెనకు ఒక పక్కన దిగువన బేస్‌మెంట్ కొంత మేర పడిపోయి ప్రమాదకరంగా మారింది. దీనిపై నుంచి వాహనదారులు ప్రయాణించడం ఆందోళన కలిగిస్తుంది. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కోరుట్ల: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ బుధవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. 20 వ వార్డులో రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన మినీ ఫంక్షన్ హాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో బీఆర్‌ఎస్ ఎంపీ రాజ్యసభ నిధులతో నిర్మించబోయే ఆర్‌వో వాటర్ ప్లాంట్ పనులకు శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 31 వ వార్డులో లైబ్రరీ అభివృద్ధికి చేపట్టబోయే పనులకు శంకుస్థాపన చేసి ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు పెండెం గణేశ్, పేర్ల సత్యం, బట్టు సునీల్, నాయకులు రహీం పాషా,కాశిరెడ్డి మోహన్ రెడ్డి, పండిత్ రాజేశ్వర్, బద్దం తుక్కారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.



ప్రొసీడింగ్ ఇస్తున్న ఎమ్మెల్యే సంజయ్

ప్రతీ బూత్‌లో 100 మంది సభ్యత్వాలు చేయించాలి

ఇబ్రహీంపట్నం: ప్రతి బూత్‌లో 100 మంది బిజేపి సభ్యత్వాలు నమోదు చేయించాలని బిజేపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని అమ్మక్కపేట గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బాయి లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు ల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని 29వ వార్డులో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం బుదవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రదాన కార్యదర్శి యాదగిరి బాబారావు పాల్గొని మాట్లాడారు. బీజేపీ సభ్యత్వం ఫోన్ నెంబర్ ఆధారంగా తీసుకోవచ్చని పేర్కొన్నారు.



మాట్లాడుతున్న పల్లె గంగారెడ్డి

సభ్యత్వ నమోదులో విస్తృతంగా పనిచేయాలి

మల్లాపూర్: బీజేపీ సభ్యత్వ నమోదులో నాయకులు విస్తృతంగా పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన 'బీజేపీ ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 'వికసిత్ భారత్ సంకల్పంతో మీరు కూడా మాతో ఏకం కండి' అనే నినాదంతో బీజేపీ సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోందన్నారు కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, నాయకులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని సిరికొండలో బుధవారం బీజేపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. గ్రామంలో ప్రతీ బూత్‌లో 200 మందికి పైగా సభ్యత్వం చేయించాలనే లక్ష్యంతో ఉన్నామని కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి అన్నారు.

దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

జగిత్యాలటౌన్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, బీజేపీ సిద్ధాంత కర్త శ్రీ పండిట్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ 108 వ జయంతి వేడుకలను జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు అనుమల్ల కృష్ణహరి, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా అధికార ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల: పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాపూర్ కాలనీ చౌరస్తా వద్ద గల దీన్ దయాళ్ ఉపాధ్యాయ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు బింగి వెంకటేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

ధర్మపురి: పట్టణంలోని గాంధీ కూడలి వద్ద బుధవారం బీజేవైఎం పట్టణశాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

రాయికల్: పట్టణంలో పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలోని పలు వార్డుల్లో మురికి కాలువలు, సీసీరోడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతూ టీయూఎఫ్ఐడీసీ ద్వారా చేపట్టే నిధులతో సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడామని, మున్సిపల్ భవన నిర్మాణం వారం రోజుల్లో ప్రారంభిస్తామని తెలిపారు. రాబోయే బతుకమ్మ, దసరా ఉత్సవాలకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులతో పాటు వచ్చే కుటుంబ సభ్యులకు భోజనం చేసేందుకు వంట చేసేందుకు షెడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, కౌన్సిలర్లు కన్నక మహేందర్, సాయికుమార్, శ్రీధర్‌రెడ్డి, మహేశ్‌గౌడ్, సునీత, కాంతారావు, అనురాధ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చైర్మన్ మోర హన్మండ్లు

విద్యతో పాటు నైపుణ్యం పెంచుకోవాలి

జగిత్యాల: విద్యతో పాటు నైపుణ్యం పెంచుకోవాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామకృష్ణ అన్నారు. ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో టాస్క్‌పై అవగాహన సదస్సు నిర్వమించారు. విద్యతో పాటు, నైపుణ్యాభివృద్ధి సాధించిన వారికే ఉద్యోగ అవకాశాలుంటాయన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ గంగప్రసాద్, టాస్క్ కో-ఆర్డినేటర్ నీరజ, శ్రీలత, సుజాత పాల్గొన్నారు.

రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేయాలి

ఇబ్రహీంపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో రక్షిత మంచినీటి ట్యాంకులను ప్రతి నెలలో 3 సార్లు శుభ్రం చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. తన కార్యాలయంలో బుధవారం కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పారిశుధ్యం లోపించకుండా పనులు చేపట్టాలని సూచించారు. 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, ఆడిట్ అధికారులకు పంచాయతీ రికార్డులు అందించాలని ఆదేశించారు. 12 గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు మంజురయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించాలని పీఆర్ ఏఈ అరుణను ఆదేశించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ శోభారాణి, పీఆర్ఏఈ అరుణ, కార్యదర్శులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డీపీవో పాఠాలు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలను బుధవారం జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్ సందర్శించి పదో తరగతి విద్యార్థులకు బయాలోజికల్ సైన్స్, గణితం బోధించారు. విద్యార్థుల పలు అనుమానాలను నివృత్తి చేశారు.

విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో స్వచ్చతా కీ భాగీదారి కార్యక్రమంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్‌తో కలిగే అనర్థాలు, తడి పొడి చెత్త వేరు చేసే విధానంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్ర గాయాలు

మల్యాల: బైక్ అదుపు తప్పి, ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని ముత్యంపేటలో బుధవారం చోటుచేసుకుంది. కొడిమ్యాలకు చెందిన కొత్తూరి శంకర్ దిగువ కొండగట్టుకు నుంచి వెళ్తుండగా, ముత్యంపేటలోని దిగువ కొండగట్టు మూలమలుపు వద్ద జగిత్యాల-కరీంనగర్ జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి, కిందపడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని విప్‌కు వినతి

పెగడపల్లి: రోడ్డు సౌకర్యం కల్పించాలని మండలంలోని రాములపల్లి గ్రామస్తులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మన్‌కుమార్‌ను కోరారు. రాములపల్లి కెనాల్ నుంచి రంగదామునిపల్లిని కలుపుతూ లింక్‌రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వ నుంచి నిధులు మంజూరు చేయించాలని స్థానికులు ధర్మపురి క్యాంపు కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ మేరకు విప్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అమిరిశెట్టి లక్ష్మీనారాయణ, రాజేందర్, మహేందర్, మల్లయ్య, శ్రీనివాస్, రమేశ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

న్యాక్‌లో నిర్మాణ రంగ కార్మికులకు ఉచిత శిక్షణ

మెట్‌పల్లి: పట్టణంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో భవన నిర్మాణ రంగ కార్మికులకు వివిధ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు షౌకత్ అలీ బుధవారం తెలిపారు. ఎలక్ట్రికల్, హౌజ్ వైరింగ్, ప్లంబింగ్, శానిటేషన్, పెయింటింగ్, డెకోరేషన్, తాపీ మేస్త్రీ, వెల్డింగ్ తదితర కోర్సుల్లో 15 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతోందన్నారు. శిక్షణలో భాగంగా ఉచిత భోజన వసతి కల్పిస్తామని, పూర్తి వివరాలకు 9440235800 అనే నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన సూచించారు.

దరఖాస్తులు ఆహ్వానం

మేడిపల్లి: మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్లో పీజీటీ ఇంగ్లిష్ పోస్టుకి గంటల ప్రాతిపదికన విద్యార్థులకు బోధించడానికి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తెలిపారు. ఆసక్తి గల వారు శనివారం మోడల్‌స్కూల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

'అక్రమ లే ఔట్లకు ఇళ్ల పర్మిషన్లు'

కొండగట్టు: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం అప్పారావుపేట గ్రామ శివారులో అక్రమంగా లే అవుట్లు వేసిన భూమిలో స్థానిక జీపీ కార్యదర్శి ఇల్లు నిర్మించుకోవడానికి పర్మిషన్లు ఇచ్చాడని, వెంటనే వాటిని రద్దు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని సర్వే నంబరు 397/ఈ, 460లల్లో అక్రమంగా లే అవుట్ చేసిన భూమిలో రియల్టర్లతో చేతులు కలిపి కార్యదర్శి పర్మిషన్లు ఇచ్చాడని దీనితో గ్రామపంచాయతీ లక్షలాది రూపాయల ఆదాయం కోల్పోతుందని తెలిపారు. వెంటనే వాటిని నిలిపివేయాలని కోరారు.

కేజీఎఫ్ అండర్ – 17 విజేత వెల్గటూర్

వెల్గటూర్ : కేజీఎఫ్ అండర్ -17 వాలీబాల్ జగిత్యాల జిల్లా స్థాయి పోటీల్లో వెల్గటూర్ జట్టు రేచపల్లి జట్టుపై విజయం సాధించి ప్రథమస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈవో ప్రభాకర్, వెల్గటూర్ జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం నందయ్య, పీడీలు జగన్, మహేశ్, రాజ్‌కుమార్, కృష్ణవేణి, మండల కన్వీనర్ భూమేశ్ క్రీడాకారులను అభినందించారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా పురుషోత్తం

కథలాపూర్: ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా కథలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గసభ్యుడు మైలారపు పురుషోత్తంను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు లింబాద్రి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు లింబాద్రి, మండల ప్రతినిధులకు పురుషోత్తం కృతజ్ఞతలు తెలిపారు.

పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లకు ఇన్సూరెన్స్

జగిత్యాలరూరల్: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లకు ఇన్సూరెన్స్ కల్పించనున్నట్లు ఎంపీవో రవిబాబు అన్నారు. మండలంలోని కన్నాపూర్‌లో మల్టీపర్పస్ కార్మికుల ఇన్సూరెన్స్ స్కీంను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు ప్రకృతి వైపరీత్యాల్లో కూడా విధులు నిర్వహిస్తారని, అలాంటి వారికి కూడా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం బాధ్యతన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రతిభ పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జగిత్యాలరూరల్: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని సీడీపీవో మమత అన్నారు. బుధవారం తిప్పన్నపేట అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మహిళలు ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల జబ్బుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూపరాణి, గణేశ్ రాథోడ్, ఏఎన్ఎం లావణ్య, సెక్రటరీ కొమురయ్య పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

మెట్‌పల్లి: అంగన్‌వాడీ సిబ్బంది పోషకాహారంపై మహిళలకు అవగాహన కల్పించాలని ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ నరేశ్ సూచించారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన పోషకాహార మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట కోఆర్డినేటర్ రాహుల్, సీడీపీఓ మణేమ్మ, సూపర్‌వైజర్ ప్రతిభ తదితరులున్నారు.



పెగడపల్లి: మండలంలోని లింగాపూర్ శివారు గ్రామం ఉప్పపల్లె ప్రాథమిక పాఠశాల భవనం వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. విద్యార్థులు లేరనే కారణంతో పాఠశాల మూసివేశారు. దీంతో భవనం వినియోగంలో లేక వృథాగా ఉండటంతో భవనం రూపురేఖలు మారిపోతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి గ్రామంలోని ఇతర అవసరాలకు భవనం కేటాయించాలని కోరారు.

ఈ సమస్యపై సంప్రదించాల్సిన అధికారి
జగన్‌మోహన్‌రెడ్డి,డీఈవో, సెల్ నంబర్: 7995087619

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

కోరుట్ల రూరల్: వారంతా ఒకే సారి ఉద్యోగంలో చేరారు.. కొత్తగా వచ్చిన ఉద్యోగం కావటంతో అందరూ మురిపెంగానే పని చేశారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దటంలో ఆ ఉపాధ్యాయులందరూ భాగమయ్యారు. ఎంతో మంది విద్యార్థులు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించడానికి కృషి చేశారు. 11 ఏళ్లుగా ఒకే పాఠశాలలో పని చేసిన 11 మంది ఉపాధ్యాయులు అందరూ ఒకే సారి బదిలీపై వెళ్తుండటంతో బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. దీంతో స్కూల్‌లో ఉద్విగ్న వాతావరణం నెలకొంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది భావోద్వేగానికి గురయ్యారు. బదిలీపై వెళ్తున్న ప్రిన్సిపాల్ పూదరి నర్సయ్య,నూతన ప్రిన్సిపాల్ మోహన్, ఉపాధ్యాయులను విద్యార్థులు, నూతన ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వనతడుపుల అంజయ్య, ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఖాదీ కాంప్లెక్స్‌పై విచారణ జరపాలని వినతి

మెట్‌పల్లి: పట్టణంలోని వెల్లుల్ల రోడ్‌లో ఉన్న ఖాదీ కాంప్లెక్స్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని యూత్ కాంగ్రెస్ నాయకులు బుధవారం కమిషనర్ మోహన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో జెట్టి లక్ష్మణ్, కొంద్ర అరుణ్, బొడ్ల ఆనంద్, పద్రె కైలాష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడికి ఆర్థికసాయం

బుగ్గారం: అనారోగ్యంతో బాధపడుతున్న తమ మిత్రుడికి ఆర్థికసాయం అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు తోటిమిత్రులు. మండల కేంద్రానికి చెందిన బొడ్డు సురేశ్ గతకొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యాడు.ఈ నేపథ్యంలో అతని ఇబ్బందులను గుర్తించిన 2001-02 ఎస్సెస్సీ మిత్రబృందం సభ్యులంతా కలిసి తమ వంతుగా రూ.30500 అందించారు. కార్యక్రమంలో గడ్డం రమేష్,శ్రీగ్లోబల్ స్కూల్ అధినేత నక్క రాజు,గాలిపెల్లి సతీష్,గైని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలి

మల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయ సంఘాలు కృషి చేయాలని ఎంఈవో దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం(ఎంఆర్సీ)లో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు అపరిష్కృత సమస్యలపై పోరాటం చేయడంతో పాటు తమ బాధ్యతలను గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు తుంగూరి సురేష్, జంగ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసిస్ట్ దినోత్సవం

కోరుట్ల: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి డాక్టర్లు, ఫార్మసిస్టులు రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్లు వినోద్ కుమార్, చైతన్య సుధ, రమేష్, రవికాంత్, సీనియర్ ఫార్మసిస్టులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు రణభేరిని విజయవంతం చేయాలి

రాయికల్: సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలో రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా నిధులు విడుదలలో జాప్యం నిరసిస్తూ రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో అక్టోబర్ 4న నిర్వహించే రణబేరి, కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి కోరారు. బుధవారం పలు గ్రామాల్లో రైతు సంఘ నాయకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, లచ్చన్న, మల్లారెడ్డి, రాము, సురతాని భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పూర్వ వీఆర్‌ఏలకు న్యాయం చేయాలి

మల్లాపూర్: గత ప్రభుత్వం చేసిన సర్దుబాటుతో తక్కువ సర్వీసుతో ఎలాంటి బెనిఫిట్స్ లేకుండానే రిటైర్మెంట్ కాబోతున్న పూర్వ వీఆర్‌ఏలకు ప్రభుత్వం న్యాయం చేయాలని తహసీల్దార్ వీర్‌సింగ్‌ను కోరారు. ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండానే పదవీవిరమణ పొంది కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వమైన రిటైర్మెంట్ కాబోయే పూర్వ వీఆర్‌ఏలకు న్యాయం చేయాలని కోరారు. వీఆర్ఏలు ఆరె రాజన్న, ఈరాదు చిన్నరాజం, సుభాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు లంచ్ బాక్సులు పంపండి

సారంగాపూర్: విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం లంచ్‌బాక్సులు ఇచ్చి కళాశాలకు పంపించాలని ప్రిన్సిపల్ రమేష్‌బాబు అన్నారు. బుధవారం సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లితండ్రులకు నిర్వహించిన పేరెంట్ సమావేశంలో మాట్లాడారు. కళాశాలకు వచ్చే సమయంలో లంచ్‌బాక్సులతో పంపించాలని సూచించారు.

సీఎస్ఐ చర్చి ఆవరణలో పుస్తక ప్రదర్శన

జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణం మిషన్‌కాంపౌండ్‌లోని ప్రసిద్ధ సీఎస్ఐ వెస్లీ చర్చ్ ఆవరణలో క్రైస్తవ సాహిత్యానికి సంబంధించిన పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనలో బైబిల్, స్టడీ బైబిల్, కామెంట్రీ, బైబిల్ వరల్డ్ డిక్షనరీ, మిషనరీల బయోగ్రఫీ, ఫ్యామిలీ బుక్స్, చిల్డ్రన్ బుక్స్, కిడ్స్ బైబిల్స్ లాంటి అనేక పుస్తకాలతో పాటు జీసస్ పెయింటింగ్స్ తదితరాలను అందుబాటులో ఉంచారు. కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి ఫాస్టర్ డాక్టర్ జీవరత్నం, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సారంగాపూర్: మొక్కలు ఎండకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో గంగాధర్ ఉపాధి హామీ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని నాగునూర్, లచ్చక్కపేట గ్రామాల్లో రోడ్ల వెంట ఉపాధిహామీ పథకం కింద నాటుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఈజీఎస్ ఏపీవో శ్రీలత, టెక్నికల్ అసిస్టెంటు శివ, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఉన్నారు.

పైడిపెల్లి వాసికి అరుదైన సత్కారం

వెల్గటూర్ : మండలంలోని పైడిపెల్లి గ్రామానికి చెందిన గాలి హరీష్ యాదవ్‌కు అరుదైన గౌరవం లభించింది. సెంటర్ ఫర్ ఫోక్ కల్చర్ స్టడీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో సింగారపు రాజ్‌కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ కొమురవెళ్లి మల్లికార్జునస్వామి ఒగ్గు కథా బృందం వారు సోమవారం ఒగ్గు కథ ప్రదర్శనపై డాకుమెంటేషన్ వర్క్‌షాప్ నిర్వహించారు. తమ కళాబృందానికి ఇంతగొప్ప అవకాశాన్ని కల్పించిన భాషా సాంస్కృతికశాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణకు, కుమారస్వామి యాదవ్‌కు కళాబృందం వారు కృతజ్ఞతలు తెలిపారు.